అన్ని రంగాలలో అగ్రగామిగా డోన్

- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- వాకర్ల చిట్‌చాట్ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన



కేవీఎస్ పార్కులో వాకర్లతో చిట్ చాట్ నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన



కేంద్రీయ విద్యాలయ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన

డోన్ : అన్నిరంగాల్లో అగ్రగామిగా డోన్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకించి ఏళ్లతరబడి కనీస అభివృద్ధికి నోచుకోని డోన్ పట్టణాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. స్థానిక కేవీఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన కేవీఎస్ పార్కులో బుధవారం ఉదయం 6 గంటలకు మంత్రి బుగ్గన వాకర్లతో కలిసి వాకింగ్ చేశారు. అనంతరం వాకర్లతో జరిగిన చిట్ చాట్ కార్యక్రమంలో పట్టణాభివృద్ధికి చేస్తున్న కృషిని మంత్రి వివరించారు. దైనందిక జీవితంలో నిత్యం ఎదురయ్యే శారీరక, మానసిక ఒత్తిళ్ల నుండి బయట పడేందుకు వ్యాయామం, యోగా చేయడమే సరైన మార్గమన్నారు. ఆ దిశగా పార్కుల్లో ఆధునిక వసతులు కల్పించామని చెప్పారు. వంద పడకల ప్రభుత్వాసుపత్రిని రూ.40కోట్లతో నిర్మిస్తున్నామని, ప్రమాదాల నివారణకు 44వ జాతీయ రహదారిపై కంబాలపాడు సర్కిల్, కొత్తపల్లె సర్కిల్ వద్ద రూ.70కోట్లతో అండర్‌పాస్ బ్రిడ్జిలను నిర్మించామన్నారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు రెండు ప్రధాన రైల్వేగేట్ల కింద అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి కూడా ప్రభుత్వం అనుమతించిందని మంత్రి గుర్తు చేశారు. రూ.300కోట్లతో తమ్మరాజుపల్లె నుంచి కొత్తపల్లె క్రాస్ రోడ్డు వరకు మరో హైవేను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నాలుగు నూతన బాల, బాలికల వసతిగృహాలు, ఐటీఐ విద్యార్థుల వసతి గృహం, పాలిటెక్నిక్, గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం, డ్రైవింగ్ శిక్షణ కేంద్రం, వెటర్నటీ కళాశాలతో పాటు ప్యాపిలిలో అత్యాధునిక వసతులతో కూరగాయలు, ఆకుకూరల మార్కెట్‌ను సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.2,500 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రూ.310 కోట్లతో హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపడం జరిగిదన్నారు. రూ.210కోట్లతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్‌గ్రిడ్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీని గెలిపించాలని, రాష్ట్రంతోపాటు డోన్ మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.

కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ఇటీవల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. వెంకటాపురం చెరువుకు వెళ్లే దారిలో పేరంటాలమ్మ గుడి వద్ద కేంద్రీయ విద్యాలయ నూతన భవన నిర్మాణాలకు స్థలం అనువుగా ఉందని, వచ్చే ఏడాది ఆఖరుకల్లా సొంత భవనం నిర్మించాలని ఆయన అధికారులకు సూచించారు. మంత్రి వెంట రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, మున్సిపల్ చైర్మన్ సప్త శైల రాజేష్, వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ అధ్యక్షులు దొరపల్లె చిరంజీవి, కురుకుందు హరి, నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సన్మానం

అడిగిన వెంటనే కేవీఎస్ పార్కులో ఆధునిక వసతులతో యోగ శిక్షణ కేంద్రానికి నూతన భవనం నిర్మించేందుకు సహకరించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని గీతా యోగాసన సంఘం అధ్యక్షుడు రాంపుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంత్రికి యోగాసన సంఘం సభ్యులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. కేవలం రెండున్నరేళ్లలోనే డోన్ అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపారని మంత్రిని సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రి బుగ్గనను సత్కరిస్తున్న దృశ్యం

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని సచివాలయం-2 పరిధిలోని గోపాల్‌నగర్, బీసీ కాలనీ, పంచమపేట కాలనీల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వంకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతారని, ఆయా కాలనీల్లో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతారన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీ సభ్యులు, సర్పంచ్‌లు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొని జవిజయంతం చేయాలని పిలుపునిచ్చారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోవెలకుంట్ల: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ వెంకటరెడ్డి సూచించారు. బుధవారం కోవెలకుంట్ల- నంద్యాల ఆర్‌అండ్‌బీ రహదారిలోని పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, జమ్మలమడుగు, బనగానపల్లె తదితర ప్రాంతాలవైపు వెళ్లే వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించారు. ఆర్సీ, లైసెన్స్ తదితర రికార్డులు లేని వాహన చోదకులకు జరిమానా విధించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోవెలకుంట్ల:పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఆల్వకొండ మద్దిలేటి, శ్రీనివాసులు, బాలతిమ్మయ్య, నరసింహులు, సుధాకర్, మధు, నాగమయ్య, గోవిందు, పుల్లయ్య, వెంకటరాముడు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

డోన్ : మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. పట్టణంలోని బేతంచెర్ల, రాయలచెరువు, గుత్తి వైపుకు వెళ్లే ప్రయాణికుల సౌకార్యర్థం రూ.2లక్షలతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని బుధవారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, బుర్రు రమాదేవి, మౌళాబీ, ఫాతిమాబీ, మహేశ్వరరెడ్డి, ఆర్ట్ రమణ, రైల్వే నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు సతీష్, బుర్రు శ్రీధర్, మేకల రాజు, గౌండ గౌస్, మున్సిపల్ డీఈ రసూల్, ఏఈ సతీష్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



మృతుని భార్యకు నగదు అందజేస్తున్న దృశ్యం

డోన్ : పట్టణంలోని 17వ వార్డులో నివసిస్తున్న షేక్ హుసేన్ అహ్మద్(40) బుధవారం మృతి చెందాడు. వైఎస్సార్ బీమా తక్షణ సాయంగా మృతుని భార్య ఫిర్దోష్‌కు రూ.10వేలను ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు పేయింటర్ మాబు, రమణ, వెల్ఫేర్ అధికారి అయ్యస్వామి, వలెంటీర్ శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

చీరెలు పంపిణీ

కోవెలకుంట్ల: సంక్రాంతి పండుగను పురష్కరించుకుని మండలంలోని పొట్టిపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చీరెలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 200 మంది మహిళలకు రూ. 50 వేలు విలువ చేసే చీరెలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రవికుమార్‌రెడ్డి, అందె వెంకటసుబ్బారెడ్డి, కానాల రామసుబ్బారెడ్డి, వలంటీర్లు హేమంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు నేరుగా వైద్య సేవలు

డోన్ : ప్రజలకు నేరుగా వైద్య సేవలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా డిప్యూటీ వైద్యాధికారి చెన్నకేశవులు అన్నారు. పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో పాటు వలంటీర్లు ఇంటింటికీ తిరిగి జ్వర పీడితులు, ఇతర వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, ప్రభుత్వం అందజేస్తున్న వైద్య సేవలపై చైతన్య పరచాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి మహర్షి, రెండవ సచివాలయం పరిధిలోని అధికారులు, వలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సంతాపం



డోలి మోస్తున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని ముత్తుమియ్యా కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు మమ్మదా మేనల్లుడు అబ్బాస్‌హుస్సేన్(24) కిడ్నీ సమస్యకు కర్నూలుని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స తీసుకుంటూ కోలుకోలేక మృతి చెందాడు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, కాటసాని ఓబులరెడ్డి అబ్బాస్ హుస్సేన్ మృతదేహానికి నివాలులర్పించారు. ఓబులరెడ్డి డోలి మోస్తూ అబ్బాస్ హుస్సేన్ అంత్యక్రియాల్లో పాల్గొన్నారు.

పగటి వేళల్లోనూ రైళ్లు నడపాలి



ఏజీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కోవెలకుంట్ల: నంద్యాల- ఎర్రగుంట్ల రైల్వే మార్గంలో పగటి వేళల్లో సుదూర ప్రాంతాలకు రైళ్ల నడపాలని ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. బుధవారం దక్షిణ మధ్య రైల్వే ఏజీఎం ధనుంజయులు కోవెలకుంట్ల రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కుందూపోరాట సమితి కన్వీనర్ కామని వేణుగోపాల్‌రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, ఓబులేసు, గడ్డం అమర్‌నాథ్, సమీన్‌బాష రైల్వేస్టేషన్ చేరుకుని ఏజీఎంకు వినతి పత్రం అందజేశారు.

టీడీపీ నుంచి 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని, ఎంపీ పోచా, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కుటుంబాలు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణంలోని జెండామాను వీధికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇమామ్ ఉసేన్, చాంద్‌బాషా, ఉసేన్‌బాషా, ఉసేన్‌వలి, బుజ్జి, నజీర్, వలి, దాస్, మహబూబ్‌బాషా, మున్నా, నాయుడు, ఎస్. చాంద్ బాషా, కరీంబాషా, పెద్ద ఇమామ్‌తో పాటు మరో ఆరు కుటుంబాల సభ్యులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యేతోపాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్‌సూర్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తామంతా ఎన్నో ఏళ్ల నుంచి టీడీపీలో కొనసాగుతున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో మా కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ప్రకటించారు.

బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడికి సన్మానం



బాలాజీసింగ్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: కోవెలకుంట్లకు చెందిన బీసీ జన సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రిటైర్డ్ ఎస్ఐ బాలాజీ సింగ్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, నాట్ల కాంప్లెక్స్ అధినేత నాట్ల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వివిధ రాజకీయ, ప్రజా సంఘాలు, మిత్ర మండలి సభ్యులు ఆయనకు పూలామలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కారక్రమంలో నాయకులు చెన్నంపల్లె భాస్కర్‌రెడ్డి, పేరుసోముల రమేష్, గుద్దేటి చంద్రశేఖర్‌రెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ గోపాల్ రెడ్డి, జోళదరాశి రాంమోహన్‌రెడ్డి, అమడాల భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెండేకంటి సుబ్రహ్మణ్యం, నాగరాజు, శిల్పా సుబ్రహ్మణ్యం, మురళీకృష్ణ, జగన్ మోహన్‌రెడ్డి, గొల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా యాదవుల ఆత్మీయ సమ్మేళనం

కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని షిర్డీసాయి ఫంక్షన్ హాల్‌లో బుధవారం అహోబిలంకు చెందిన శ్రీకృష్ణభగవాన్ అన్నదాన సేవా సంస్థ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. అన్నదాన సంస్థ అధ్యక్షుడు చల్లా నరసింహప్రసాద్, కొలిమిగుండ్ల ఎంపీపీ కారపాకుల నాగవేణి, వైఎస్సార్ కడప జిల్లా దన్నవాడకు చెందిన కాంట్రాక్టర్ గోవిందు యాదవ్, వద్దిరాల లక్ష్మయ్య యాదవ్‌ను నాయకులు సన్మానించారు. యాదవులు ఐక్యమత్యంగా మెలగాలని చల్లానరసింహప్రసాద్ సూచించారు. కలిసి కట్టుగా ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చన్నారు. కష్టాల్లో ఉన్న యాదవ సోదరులను ఆదుకునేందుకు కృషి చేయాలన్నారు. పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత స్థానాల్లో ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు మధుసూదన్, బెలుం హుశేని, రాంగోపాల్ ,కారపాకుల జయరామకృష్ణ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

డోన్ రూరల్ : మండల పరిధిలోని వెంకటనాయునిపల్లి గ్రామంలో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ చంద్రశేఖర్ నాయుడు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో రూ.20లక్షలతో డబుల్ రోడ్డు వేయిస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి

ఘనంగా పెద్దమ్మ దేవర ఉత్సవాలు

బేతంచెర్ల: మండలపరిధిలోని రహిమానుపురం గ్రామంలో పెద్దమ్మ దేవర బుధవారం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ అమ్మతోపాటు గ్రామ దేవతలైన సుంకులమ్మ, గోధుమారి ఎల్లమ్మకు బోనాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, మాజీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, రంగాపురం మాజీ సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి హాజరై పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, గూని నాగరాజు, సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయుల జయంతి

బేతంచెర్ల: పట్టణంలోని బలిజ సంఘం కార్యాలయంలో శ్రీకృష్ణ దేవరాయల 563 జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నాయలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు హరి, కృష్ణుడు, సుబ్బారెడ్డి, వీర భద్రుడు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మురళీ, మద్దిలేటి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

బేతంచెర్ల: ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతగా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంగన్న, ఈఓ ఆర్డీ వెంకట రంగనాయక్, సూపరిండెంట్ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అసిస్టెంట్స్‌తో 2024-25 గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వచ్చిన నిధుల మేరకు గ్రామాల్లో చేపట్టాల్సిన సీసీ రోడ్లు, డ్రైనేజీ, పైపులైన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సోమశేఖర్, ఏఓ కిరణ్ కుమార్, ఏపీఓ శేషన్న, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, మద్దమ్మ, వెంకటలక్ష్మమ్మ, ఆదిలక్ష్మి బాయి పాల్గొన్నారు.

డోన్ రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బందికి, సర్పంచ్, ఎంపీటీసీలతో నిర్వహించిన పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. శాశ్వత అభివృద్ధి పనులు ఎంపిక చేసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

గ్రామాల అభివృద్ధికి దోహదపడాలి

కొలిమిగుండ్ల: ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని ఎంపీడీఓ సాయికృష్ణ, సూపరింటెండ్ ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో గ్రామాభివృద్ధి ప్రణాళికలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయితీల అభివృద్ధికి అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలయ్యే నిధులతో చేపట్టాల్సిన పనులపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం,తాగునీరు,మౌలిక వసతుల కల్పన తదితర అంశాల గురించి వివరించారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

రూ. 1,500 కోట్లతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వేదికపై ఎంపీ పోచా, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి

కోవెలకుంట్ల: గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో బనగానపల్లె నియోజకవర్గంలో రూ. 1,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. కోవెలకుంట్ల పట్టణంలో రూ. 3.80 కోట్లతో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని బుధవారం నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు- నేడు కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో రూ. 100 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామన్నారు. రూ. 120 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్ లైన్ పనులు చేపట్టామన్నారు. రూ. 700 కోట్లతో బీటీ రోడ్లు వేసినట్లు వెల్లడించారు. బనగానపల్లెలో రూ. 22 కోట్లతో 100 పడకల ఆసుపత్రి, రూ. 3.80 కోట్లతో కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రి, అవుకులో రూ. 2.50 కోట్లతో సీహెచ్‌సీ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభ్యుడు కరుణాకర్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మండల కోఆప్షన్‌మెంబర్ దిల్కాబాష, వైఎస్సార్‌సీపీ నాయకులు భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, అమడాల శంకరయ్య, గడ్డం వరప్రసాద రెడ్డి, నాట్ల వెంకటేశ్వరరెడ్డి, డీవీ శేషిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీరాముల అబ్రహం, వీరారెడ్డి, పేరా నాగార్జున రెడ్డి, ఓబుళరెడ్డి, శ్రీనివాసరెడ్డి, డాక్టర్లు గిరీష్, వెంకటలక్ష్మి, నవీన్, కృష్ణమూర్తి, షర్మిలాభాను, మేఘన, తహసీల్దార్ పుష్పకుమారి, ఎంపీడీఓ సయ్యదున్నీసా, ఈఓపీఆర్ రాధిక, ఏఓ గోపీనాథ్ పాల్గొన్నారు.

టీడీపీ నేతలూ... కంటి వెలుగులో ఆపరేషన్లు చేయించుకోండి !

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయలతో సీసీరోడ్లు, ఆర్‌అండ్‌బీరోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతి, ప్రభుత్వ భవనాలు తదితర అభివృద్ధి పనులు చేసినా టీడీపీ నాయకులకు కన్పించడం లేదని ఆరోపించారు. ఆ పార్టీ నేతలకు కళ్లు బైర్లు కమ్ముకున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు పథక కింద ఆపరేషన్లు చేయించుకోవాలని ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేక రోగులకు వైద్యం అందేది కాదన్నారు. ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ల నియామకం కోసం నిరాహార దీక్షలు, పాదయాత్ర చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అప్పటి ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆసుపత్రి బాగోగులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు గుండెపోటుకు సంబంధించి అత్యవసరానికి రూ. 40 వేలు విలువ చేసే ఎలాగ్జిమ్ ఇంజెక్షన్లను సైతం అందుబాటులో ఉంచిందని ఈ సందర్భంగా కాటసాని గుర్తు చేశారు.

మౌలాలిస్వామి దర్గా అభివృద్ధికి విరాళం



రూ. 50 వేలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

కోవెలకుంట్ల: స్థానిక జెండామాను వీధిలో వెలసిన మౌలాలిస్వామి దర్గా అభివృద్ధికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం రూ. 50 వేలు విరాళమందించారు. అంతకు ముందు ఎమ్మెల్యేతోపాటు నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు దర్గాలో ఫతేహాలు సమర్పించారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, న్యాయవిభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

- రూ. 2.43 కోట్లతో జరిగిన అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని

అవుకు: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండల కేంద్రం అవుకులోని 30 పడకల ఆసుపత్రిలో రూ.2.43 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను బుధవారం జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ జఫ్రుల్లా,ఆసుపత్రి సూపరింటెండెంట్ అభినయ్, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి,అవుకు సొసైటీ చైర్మన్ చల్లా విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మీ, నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్యసేవలు అందజేస్తున్న సీఎం జగనన్నకే దక్కిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష అమలు తీరును ప్రతిఒక్కరూ అభినందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను నిర్మించడంతో ప్రజలకు నేరుగా వైద్య సేవలు అందుతున్నాయని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 5లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచిన సీఎం జగనన్న పేదలకు అండగా నిలిచారన్నారు. అవుకు పీహెచ్‌సీని దివంగత నేత చల్లా రామక్రిష్టారెడ్డి కృషితో 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయ్యిందని గుర్తు చేసిన ఎమ్మెల్యే కాటసాని ప్రస్తుతం హాస్పిటల్‌ను సకల సదుపాయాలతో ఆధునీకరించడమే కాకుండా 8 మంది డాక్టర్లు, 28 మంది సిబ్బందిని నియమించామని వివరించారు.అనంతరం నూతనంగా నిర్మించిన అంబులెన్స్ రూమ్, పేషెంట్ అటెండర్ రూమ్, ఆక్సిజన్ ప్లాంట్, జనరేటర్ రూమ్,పోస్ట్ ఆపరేటివ్ రూమ్, బ్లడ్ స్టోరేజ్ రూమ్, న్యూ లేబర్ రూమ్, ల్యాబ్ ఎక్యుప్‌మెంట్, ఆపరేషన్ థియేటర్ రూమ్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, చల్లా చరణ్ రెడ్డి, సర్పంచ్ మందా గుర్రమ్మ, అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి శేగు వెంకటేశ్వర్లు, మద్దిలేటిగౌడ్, గంగాధర్, తెలుగు రామప్ప పాల్గొన్నారు.



కనెక్టింగ్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, చిత్రంలో జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, చల్లా కుటుంబ సభ్యులు

ఇంటింటికీ తాగునీరు

ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. అవుకు నవాజ్ కొండ మీద రూ.1.43 కోట్ల వ్యయంతో 2.50 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంతో నిర్మించిన ట్యాంక్‌ను బుధవారం జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, చల్లా కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీరు ఎలాంటి అవాంతరాలు లేకుండా అందించాలనే ఉద్దేశంతో ట్యాంక్ నిర్మాణ పనులు చేపట్టి శరవేగంగా పూర్తి చేయించామన్నారు. ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయించామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ ఉమామహేశ్వరరెడ్డి, ఏఈ కరిముల్లా, ఈఓ అశ్విన్ కుమార్ పాల్గొన్నారు.

గోసానిపల్లిలో చోరీ

డోన్ రూరల్ : గోసానిపల్లిలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగిందని బాధితుడు గుడిపాడు శివలింగం బుధవారం తెలిపారు. బేతంచెర్ల మండలంలోని రైమాపురంలో జరుగుతున్న దేవరకు వెళ్లామన్నారు. తాళం పగిలిన విషయాన్ని ఇంటి పక్కన వారు సమాచారం అందించడంతో వచ్చి చూడగా 100 తులాలు వెండి, తులం బంగారు, రూ 25వేలు నగదు లేదన్నారు. రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశామని వాపోయాడు.